# ధరల పెరుగుదలపై కేంద్రంపై నిరసన చేపడతాం

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్**

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 05:** ధరల పెరుగుదలపై కేంద్రంపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ తెలిపారు. శనివారం చౌడబోయిన పరశురాములు అధ్యక్షతన స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచడం వల్ల సామాన్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు తగ్గించాలని అనేక పోరాటాలు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అయినప్పటికీ ధరలను తగ్గించకుండా పేద ప్రజలతో చెలగాటమాడుతున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా పెరిగిన ధరలను తగ్గించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజలను చైతన్య పరిచి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య రవి పోతు ప్రవీణ్ గిరబోయిన స్వామి ఆంజనేయులు బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# నార్త్ సిటీ కి మెట్రో రైలు ను సాధించే వరకు పోరాటం కొనసాగిస్తాం: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 05:** హైదరాబాద్ మహానగరానికి ఉత్తరం వైపు గల నార్త్ సిటీకి మెట్రో ను విస్తరించాలని కోరుతూ ఈ నెల 7వ తేదీన ఆదివారం ఉదయం 9:00 గంటలకు మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో జీడిమెట్ల విలేజ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే మహా ధర్నాకు మద్దతు ఆవ్వాలని కోరుతూ మెట్రో సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని పేట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో కలసి వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తర భాగం మరింత వేగవంతంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో పెద్దలు కెసిఆర్ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జెబిఎస్ నుంచి అల్వాల్ మీదుగా తూము కుంట మార్గం తో పాటు ప్యారడైజ్ నుంచి బోయిన్ పల్లి, సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు మెట్రో రైలు విస్తరణ పై సర్వే సంస్థలకు పనులను అప్పగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పనులను పక్కనపెట్టి ఫోర్త్ సిటీ అంటూ నూతన మార్గానికి మెట్రో ను విస్తరిస్తుంది. నిత్యం లక్షల మంది ఉద్యోగులు సుచిత్రా కొంపల్లి కుత్బుల్లాపూర్ ప్రాంతాల నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అతివేగంగా అభివృద్ధి చెందుతున్న నార్త్ సిటీకి మెట్రో సాధనకై కృషి చేస్తున్న మెట్రో సాధన సమితికి నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ జార్జి ఓరుగంటి వెంకట్ పుప్పాల నాగరాజు మూర్తి రవి రావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు..

## ఆర్ ఆర్ నగర్ రోడ్డు నెంబర్ 2 లో చెట్లను తొలగించిన మున్సిపల్ అధికారులు



**షణ్ముఖ వెలుగు కేతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి అక్టోబరు 05:** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని కేతన పల్లి మున్సిపాలిటీ ఆర్ ఆర్ నగర్ రోడ్డు నంబర్ 2 లో రోడ్డు చిన్నదిగా ఇరుకుగా ఉండడంతో పక్కన ఉన్న డ్రైనేజీలో పిల్లలు పశువులు పడడం తో వెడల్పు కార్యక్రమం హైడ్రా ను తలపించినట్టు జెసిబి తో చెట్లను మునిసిపల్ అధికారులు తొలగించారు. తొమ్మిది ఫీట్ల రోడ్డు ఉండడంతో కాలనీ వాసుల రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. ఈ కారణం చేత కాలనీవాసులు సభ్యులు 9వ వార్డు కౌన్సిలర్ కు చెప్పడంతో వెంటనే స్పందించి అధికారులకు చెప్పడంతో అధికారులు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉద్యోగులు విద్యుత్తు సిబ్బంది వెల్ఫేర్ అధ్యక్షులు మందల రాజిరెడ్డి కార్యదర్శి కృష్ణమూర్తి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి జ్ఞానోదయ కళాశాల లో జాబ్ మేళా కు విశేష స్పందన

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 05:** మెట్ పల్లి లోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళా కు మంచి స్పందన వచ్చినట్లు కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ తెలియజేశారు ఇంటర్వ్యూ లకు 72 మంది అభ్యర్థులు హాజరు కాగా మొదటి రౌండ్ లో 18 మంది ఎంపిక అయ్యారు. వీరికి ఆన్ లైన్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయబడును. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అభ్యర్థులకు జ్ఞానోదయ డిగ్రీ మరియు పీజీ కళాశాల కరస్పాండెంట్ అభినందనలు తెలిపారు.





## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో విశేష పుష్పార్చన

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 05:** మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజున విశేష పుష్పార్చన కార్యక్రమం జరిగింది వివిధ రకాల పూలతో ఆలయాన్ని అలంకరించి అమ్మవారికి పంచామృత అభిషేకం తో పాటు వివిధ రకాల పువ్వుల తో అర్చన చేసినారు ఈ కార్యక్రమానికి మైలారపు రాంబాబు సంతోషిని ఆర్యవైశ్య సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి లక్ష్మి దంపతులు పాల్గొని అమ్మ వారికి పుష్పార్చన చేసినారు ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్ పావని మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఎలిమి రవి జ్యోతి దొంతుల లక్ష్మీనారాయణ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ జొన్న శ్రీనివాస్ గంప శ్రీనివాస్ చిటిమెల్లి శ్రీనివాస్ బండారు గోపి జొన్న చిన్మయి కటకం జ్యోతి పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## అలరించిన రామకృష్ణ కళాశాలల ముందస్తు బతుకమ్మ వేడుకలు







**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 05:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక రామకృష్ణ జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ప్రత్యేకంగా విద్యార్థినిలు చేసిన నృత్యాలు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ డైరెక్టర్లు హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సకినాల రాజు ఉపన్యాసక బృందం అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కరాటేలో నైపుణ్యాన్ని పెంచుకోవాలి

...ఆలేరు ఎస్సై రజినీకర్




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 05:** కరాటేలో ప్రతి విద్యార్థి నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఆలేరు ఎస్సై రజనీకర్ అన్నారు. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మాస్టర్ దర్శనం క్రాంతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో సుమారు ఇరువై మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై రజినీకర్ చేతుల మీదుగా బెల్ట్ లు సర్టిఫికెట్స్ అందజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ చదువుతో పాటు కరాటే నేర్చుకోవడం చాలా అవసరమన్నారు. ప్రస్తుతం సమాజంలో అమ్మాయిలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు ప్రతి విద్యార్థిని కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## నాగరాజు గౌడ్ ను పరామర్శించిన మోకు దెబ్బ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 05:** ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు మాటూరి నాగరాజు గౌడ్ ఇటీవలే తాటి చెట్టు పై నుంచి పడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన సందర్భంగా మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి దూడల సాగర్ గౌడ్ గౌడ సంఘం నాయకులు బైరి అమృతం గౌడ్ బైరి నర్సింలు గౌడ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి అడ్డ గూడూరు అక్టోబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అడ్డ గూడూరు ఎంపీడీవో శంకరయ్య ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

